ప్రజాశక్తి

మంగళవారం 30 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల







మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ఆదర్శ కమ్యూనిస్టు సుబ్బారావు

నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

▶ 8లో

బ్యాంకు ఖాతాలకు పింఛన్ల నగదు

కమిషనర్ జస్వంతరావు

7లో ▲

నేడు ముఖ్యనేతల ప్రచారం

8లో ▲

ఎన్నికల బరిలో

140 మంది అభ్యర్థులు..

- ఒంగోలు పార్లమెంట్‌కు 25 మంది..
- 8 నియోజకవర్గాలలో 115 మంది పోటీ
- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం



ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నిలలో ఒంగోలు పార్లమెంట్, 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 140 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభ్యర్థులు ఎవరూ నామినేషన్లు ఉపసంహరించుకోలేదు. దర్శి, సంతనూతలపాడు నియోజకవర్గాలలో సైతం ఎలాంటి నామినేషన్ల ఉపసంహరణ జరగలేదు. మిగిలిన నియోజకవర్గాలలో 31 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.

పార్లమెంట్ బరిలో 25 మంది..

ఒంగోలు పార్లమెంట్ ▶ 2లో

మా లక్ష్మిని గెలిపించండి..

- దర్శిని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తాం..
- అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-దర్శి

తెలుగుదేశం, జనసేన, బిజెపి దర్శి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని గెలిపిస్తే అన్ని విధాలా దర్శి నియోజకవర్గాన్ని అభివద్ధి చేసి చూపిస్తామని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం కురిచేడు మండలం, రామాంజనేయ కాలనీ, నాంచారపురం, మున్నయ్య కాలనీ, ముష్టి గంగవరం గ్రామాలలో గొట్టిపాటి లక్ష్మితో కలిసి రవికుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ ▶ 2లో



గొట్టిపాటి లక్ష్మితో కలిసి గొట్టిపాటి రవికుమార్ ప్రచారం

మా లక్ష్మిని గెలిపించండి..

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ తమ కుటుంబం మాట ఇస్తే తప్పమని, దర్శిని గతంలో లేని విధంగా అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారన్నారు. చంద్రబాబు ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని ప్రజలందరూ నమ్ముతున్నారని, వచ్చే ఎన్నికల్లో లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో పూలు చల్లుతూ మహిళలు హారతులు పట్టారు. సాయంత్రం ఆవుల మందనాయుడు పాలెం, ఈవై కాలనీలో గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ గ్రామాలలో అభివద్ధి తన లక్ష్యమని, అన్ని విధాలా మీ ఇంటి ఆడపడుచుకు అండగా ఉండాలని కోరారు. తమ కుటుంబం 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ అన్ని విధాలా సేవలందిస్తోందన్నారు. అన్ని విధాలా నియోజకవర్గానికి మేలు చేస్తానని హామీ ఇచ్చారు. మహిళలు పెద్ద ఎత్తున పూలు జల్లుతూ హారతులు బట్టి గజమాలతో సత్కరించారు. మేళతాళాలతో, తారాజువ్వలతో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. దర్శి పట్టణంలోని సందువారిపాలెంలో డాక్టర్ కడియాల లలిత సాగర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన వారు టిడిపిలో చేరగా వారికి లలిత సాగర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి.. గొట్టిపాటి లక్ష్మిని గెలిపించాలని కోరారు. కార్యక్రమాలలో దర్శి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, కర్ణ, శ్రీనుతో పాటు కురిచేడు మండల పార్టీ అధ్యక్షుడు నెమలయ్య, నాయకులు బాలయ్య, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ సునీలు, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో 140 మంది అభ్యర్థులు

(మొదటిపేజీ తరువాయి)

బరిలో 25 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈదా సుధాకర్ రెడ్డి(జాతీయ కాంగ్రెస్ పార్టీ) చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి(వైసిపి), మాగుంట శ్రీనివాసులురెడ్డి(టిడిపి), 22మంది గుర్తింపు పొందిన, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు.

నియోజకవర్గాల బరిలో 115 మంది..

జిల్లాలోని 8 నియోజకవర్గాలలో 140 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. యర్రగొండపాలెం నియోజక వర్గంలో మొత్తం 14 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. బూదాల అజితారావు(కాంగ్రెస్), తాటిపర్తి చంద్రశేఖర్ (వైసిపి), గూడూరి ఎరిక్షన్‌బాబు(టిడిపి)తో పాటు 11 మంది రిజిస్టర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికలలో పోటీపడు తున్నారు. దర్శి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 11 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. వీరిలో పుట్లూరి కొండారెడ్డి(కాంగ్రెస్), బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి(వైసిపి), గొట్టిపాటి లక్ష్మి(టిడిపి)తో పాటు 8 మంది రిజిస్టర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడుతున్నారు. సంతనూతలపాడు నుంచి 14 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. పాలపర్తి విజేష్‌రాజ్(కాంగ్రెస్), మేరుగు నాగార్జున(వైసిపి), బిఎన్ విజయ్‌కుమార్(టిడిపి)తో పాటు 11 మంది రిజిస్టర్, స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కొండపి నుంచి 15 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. పసుమర్తి సుధాకర్‌రావు (కాంగ్రెస్), ఆదిమూలపు సురేష్ (వైసిపి), డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి(టిడిపి)తో పాటు 12 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీపడుతున్నారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 26 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. వీరిలో తురకపల్లి నాగలక్ష్మి(కాంగ్రెస్), బాలినేని శ్రీనివాస రెడ్డి(వైసిపి), దామచర్ల జనార్ధనరావు (టిడిపి)తో పాటు 23 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. కనిగిరి నియోజకవర్గం నుంచి 12 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. దేవరపల్లి సుబ్బారెడ్డి (కాంగ్రెస్), దద్దాల నారాయణ(వైసిపి), ముక్కు ఉగ్రనరసింహారెడ్డి(టిడిపి)తో పాటు 8 మంది రిజిస్టర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. మార్కాపురం నుంచి అత్యధికంగా 27 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. సయ్యద్ జావేద్ అన్వర్(కాంగ్రెస్), అన్నా వెంకట రాంబాబు (వైసిపి), కందుల నారాయణరెడ్డి(టిడిపి)తో పాటు 24 మంది రిజిస్టర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. గిద్దలూరు నుంచి 21 మది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పగడాల పెద్ద రంగస్వామి(కాంగ్రెస్), కె.నాగార్జున రెడ్డి(వైసిపి), ముత్తుముల అశోక్ రెడ్డి(టిడిపి), 18 మంది రిజిస్టర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారు.

10 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-వేటపాలెం



కాంగ్రెస్‌లో చేరుతున్న కార్యకర్తలు

వైసీపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురం గ్రామంలో 10 కుటుంబాలు సోమవారం ఆమంచి కృష్ణమోహన్ సమక్షంలో చేరారు. కొల్లుకుల శ్రీను, సోమశేఖర్, పవన్ కుమార్, బాలసుబ్రమణ్యం, హేమచంద్రరావు నివాసంలో చీరాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మాచర్ల మూర్తిలింగం, సోమశేఖర్, పవన్ కుమార్, బాలబ్రహ్మం, హేమసుందర్‌రావులు ఆయనను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బండ్ల బాబు, కర్ణ ఇందు శంకర్, గుత్తి రామలింగా వరప్రసాద్, గుంటూరు సాంబశివరావు, దంతం గోపాలకృష్ణ, పింజల గోవర్ధన్, గుత్తి మల్లయ్య, లీల రఘునాథరావు, పృథ్వీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించండి

ప్రజాశక్తి-పుల్లలచెరువు



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గూడూరి చెల్సియా

పుల్లలచెరువు అభివృద్ధి చెందాలంటే టిడిపిని గెలిపించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, కుమారుడు గూడూరి అజిత్ అన్నారు. సోమవారం పుల్లలచెరువులో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లలచెరువు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలం అభివృద్ధి చెందాలంటే టిడిపిని గెలిపించాలని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబు, ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసులురెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, నాయకులు శనగా నారాయణరెడ్డి, బడిపాటి ఓబులు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో అమర్నాథ్

ప్రజాశక్తి-వేటపాలెం



ప్రచారంలో పాల్గొన్న అమర్‌నాథ్

జరగనున్న ఎన్నికలలో చీరాల అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన కుమారుడు గౌరీ అమర్ నాథ్ కోరారు. సోమవారం ఆయన మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ రావుపేటలో ఇంటింటికీ తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను, బీసీ డిక్లేషన్ ద్వారా లభించే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యని, బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొగడదండ రవికుమార్, నాసిక వీరభద్రయ్య, ఒలుకుల కోటయ్య, పొగడదండ వెంకటేశ్వర్లు, కర్ణ శ్రీనివాస్, గుత్తి కుమార్, పత్తిపాటి శ్రీనివాసరావు, ఒలుకుల అయ్యప్ప, పింజల సుబ్రహ్మణ్యం, పింజల భాస్కర్, గుత్తి భాస్కర్, సబ్జా వెంకట సుబ్బారావు, పింజల రేణుకేశ్వరరావు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

25 కుటుంబాలు టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు



టీడీపీలో చేరిన వారితో అశోక్‌రెడ్డి

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో గడికోట పంచాయతీ మాజీ సర్పంచులు ముచ్చుకుండ్ల రామసుబ్బయ్య, మందగిరి రంగస్వామి, దూదేకుల నరసింహులు ఆధ్వర్యంలో దేవనగరం గ్రామానికి చెందిన ఇద్దరు వార్డు మెంబర్లతో సహా 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి అశోక్‌రెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో స్థానికంగా ఉండే అశోక్‌రెడ్డి గెలుపు కోసం వారు కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వార్డు మెంబర్లు తాళ్ల శ్రీనివాసులు, కసినా వెంకటేశ్వర్లు తాళ్ల బాల గురువయ్య నల్లమేకల రమణయ్య మందగిరి తిరుపతయ్య, తానం శ్రీధర్, గుఱ్రపుసాల వెంకట రమేష్, తాళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బరిలో 15 మంది అభ్యర్థులు


ప్రజాశక్తి-చీరాల

నామినేషన్ విత్‌డ్రా ప్రక్రియలో భాగంగా రెండు నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో మొత్తం 17 మంది అభ్యర్థులకు గాను సోమవారం ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను విత్ డ్రా చేసుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన దేవరపల్లి రంగారావు, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అభ్యర్థి జంజనం కృష్ణ ఇరువురు వారి వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మొత్తంగా 15 మంది బరిలో ఉన్నారని ఆర్వో సూర్యనారాయణరెడ్డి తెలిపారు.

వెంకటేష్‌బాబును గెలిపించండి

ఎన్నికల ప్రచారంలో కరణం గీత, గోరంట్ల సుధారాణి

ప్రజాశక్తి-వేటపాలెం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గీత, సుధారాణి తదితరులు

జరగనున్న ఎన్నికలలో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వెంకటేష్ బాబును గెలిపించాలని కరణం గీత కోరారు. సోమవారం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని అయోధ్యనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీరాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని గడప గడపకూ వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జేసిఎస్ ఇన్‌ఛార్జి లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతు, చల్లా జనార్దన్‌రావు, కర్ణ లక్ష రావు, బట్ట శ్రీను, రాంబాబు, వేంకటేశ్వరరావు, పాపారావు, గట్టు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బండారు విజయ్, అనిల్, కొలుకుల శ్రీనివాసరావు, బుద్ధి రవి, కర్ణ ప్రసాద్, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి, 10వ వార్డు కౌన్సిలర్, మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, మద్దులూరి సీతమహాలక్ష్మి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్పు బాలే, వాసిమల్ల బ్రదర్స్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఆర్‌టిసి బస్సు దగ్ధం

డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-శింగరాయకొండ

షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో తెలంగాణా రాష్ట్రానికి చెందిన ఆర్‌టిసి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన టంగుటూరు మండల పరిధిలోని సూరారెడ్డిపాలెం వద్ద జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం...తెలంగాణా రాష్ట్రం కోదాడ డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు తిరుపతి నుంచి 23 మంది ప్రయాణికులతో కోదాడకు బయలు దేరింది. బస్సు సూరారెడ్డిపాలెం వద్దకు రాగానే బస్ ఇంజన్‌లోంచి పొగలు రావటాన్ని డ్రైవర్ రత్నలాల్ గమనించాడు. వెంటనే అప్రమత్తమై ప్రయాణికులను బస్సులోంచి బయటకు దించాడు. ప్రమాదం గురించి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులకు



మంటల్లో కాలిపోతున్న బస్సు

సమాచారం అందడంలో వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది.ప్రయాణికులను మరో బస్సు ద్వారా వారి గమ్య స్థానాలకు చేర్చారు. శింగరాయకొండ సిఐ దాచేపల్లి



ప్రమాదంలో దగ్ధమైన బస్సు

రంగనాథ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బస్సు డ్రైవర్ రత్నలాల్ అప్రమత్తంగా వ్యవహరించడం వల్లే తాము ప్రమాదం నుంచి బయట పడినట్లు ప్రయాణికులు తెలిపారు.

వైసిపితోనే పేదల సంక్షేమం : దద్దాల

ప్రజాశక్తి - కనిగిరి

వైసిపితోనే పేదల సంక్షేమం సాధ్యమని వైసిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ తెలిపారు. కనిగిరి మండలం తాళ్లూరు పంచాయతీ పరిధిలోని పాలూరి వారిపల్లిలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ సంక్షేమ ప్రజా పరిపాలన సాగాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎమ్మెల్యేగా తననను, వైసిపి ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి ,కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైసిపి నాయకులు మూలె మాలకొండారెడ్డి , రహీం, బుజ్జి ,పాలూరి నాగిరెడ్డి, పాలూరి సుబ్బారెడ్డి ,గాలి తిరపతయ్య,సిద్దారెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో దద్దాల ప్రచారం

గుడ్ మార్నింగ్ కనిగిరి అంటూ వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఏడు గంటలకు టీ దుకాణాల వద్ద ఉన్న ప్రజలతో కలిసి టీ తాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని



స్థానికులతో మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

కోరారు. పేదల సంక్షేమం వైసిపితోనే సాధ్యమని తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఒంగోలు బస్టాండ్ వద్ద నుంచి బొడ్డు చావిడి, ఎంఎస్ఆర్ రోడ్డులో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ,ఎఎంసి చైర్మన్ సాల్మన్ రాజ్, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, సాయిబాబా దేవస్థానం అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, వార్డు కౌన్సిలర్లు దేవకి రాజీవ్, నక్క రామకృష్ణ , వైసిపి పట్టణ ఎస్‌సిసెల్ నాయకుడు కిషోర్ , వైసిపి నాయకులు వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, జిలాని తదితరులు పాల్గొన్నారు.

దద్దాలకు మద్దతుగా ప్రచారం..

వెలిగండ్ల : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజారంజక మైనదని వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు.పేద బడుగు బలహీన వర్గాలకు పెద్దపీటవేసే మేనిఫెస్టో అని తెలిపారు. వైసిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని పందువ నాగులవరం పంచాయతీలో సోమవారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో పేద ప్రజలందరికీ నేరుగా లబ్ది చేకూరినట్లు తెలిపారు. దద్దాల నారాయణ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి తిరుపతిరెడ్డి, కటికల వెంకటరత్నం, వైసిపి మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, ఎంపిటిసి పాప బత్తిని నాగేశ్వరరావు, సేవాదళ్ అధ్యక్షుడు చెన్న కృష్ణయ్య, వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్, సింగిల్ విండో మాజీ చైర్మన్ పొల్ల సుబ్రహ్మణ్యం, వైసిపి యూత్ మండల అధ్యక్షుడు దమ్ము కేశవులు, వైసిపి నాయకులు నాగూర్ యాదవ్, ఎలికా రమణయ్య, తెలుగు రమణయ్య, శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు టంగుటూరులో సిఎం ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం టంగుటూరు రానున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ సోమవారం పరిశీలించారు. టంగుటూరులో జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన టంగుటూరుకు చేరుకుంటారు. సెంటర్‌లో కొండపి నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి బస్సు మీద నుంచి ప్రసంగించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లకు కూడా పరిశీలించారు. వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌తో మాట్లాడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పిలు నాగేశ్వరరావు, శ్రీధర్ రావు,. ఒంగోలు డిఎస్‌పి కిషోర్ బాబు, శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి సురేష్, ఎస్‌పి

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

కొండపి నియోజకవర్గ పరిధిలోని టంగుటూరులో మంగళవారం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కోరారు. టంగుటూరులోని వైసిపి కార్యాలయం వద్ద కొండపి నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



కార్యకర్తలతో మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

మాట్లాడుతూ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార నిమిత్తం మంగళవారం ఉదయం 10:30 గంటలకు టంగుటూరుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కొండేపి నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పర్యటించారు.

ప్రాణం తీసిన ఈత సరదా

ప్రజాశక్తి-మద్దిపాడు



మృతి చెందిన సాంబశివరావు

ఈత సరదా ఓ వ్యక్తి ప్రాణం తీసింది.. ఈ ఘటన మండల పరిధిలోని మల్లవరం గుండ్లకమ్మ డ్యాం వద్ద సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఒంగోలు రాజాపానగల్ ఐదోవ లైన్‌కు చెందిన గోరిపర్తి సాంబశివరావు (38) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం స్నేహితులతో కలిసి మల్లవరం డ్యామ్ వద్దకు వెళ్లాడు. సరదాగా ఈత కొట్టేందుకు డ్యామ్‌లో దిగాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి పోయాడు. ఎంతకు బయటకు రాలేదు. సోమవారం నీటిపై మతదేహం తేలడంతో బయటకు తీశారు. ఘటనా స్థలాన్ని ఎఎస్ఐ రమేష్ పరిశీలించారు. మతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెక్కు బౌన్స్ కేసులో ఏడాది జైలు

ప్రజాశక్తి - కనిగిరి

సిఎస్ పురం మండలం అరివేముల గ్రామానికి చెందిన అన్నపురెడ్డి పరమేశ్వర రెడ్డి అనే వ్యక్తి వెలిగండ్ల మండలం తమ్మినేని పల్లి గ్రామానికి చెందిన కరారి సిద్దారెడ్డి వద్ద రూ.3,70,000 అప్పుగా తీసుకున్నాడు. అందుకు గాను 3,70,000 చెక్కు ఇచ్చాడు. సిద్దారెడ్డి చెక్కును తన బ్యాంకులో వేయగా అది బౌన్స్ అయ్యింది. దీంతో సిద్దారెడ్డి కోర్టులో కేసు వేశాడు. కనిగిరి కోర్టు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కె.భరత్ చంద్ర నిందితుడు అన్నపురెడ్డి పరమేశ్వర రెడ్డికి ఏడాది జైలు శిక్ష, రూ.3,70,000 పరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం తీర్పు ఇచ్చారు.



మృతిచెందిన వెంకటేష్

కాలేజీ బస్సు ఢీకొని ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

కాలేజీ బస్సు ఢీకొన్న ఘటనలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి మృతిచెందాడు. ఈ ఘటన టంగుటూరు మండల పరిధిలోని పేస్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద సోమవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పేస్ కళాశాలలో బిటెక్ రెండో సంవత్సరం చదువుతున్న దొర్నికొండ వెంకటేష్ (23) మృతిచెందాడు. అందిన వివరాల ప్రకారం... మృతుడు వెంకటేష్ జాతీయ రహదారి దాటి కళాశాలలోకి వెళ్తున్నాడు. అదే సమయంలో టంగుటూరు వైపు నుంచి కళాశాలలోకి వెళుతున్న పేస్ ఇంజినీరింగ్ కళాశాల బస్సు వెంకటేష్‌ను ఢీ కొట్టింది. దీంతో వెంకటేష్ రోడ్డు డివైడర్‌పై పడటంతో తలకు తీవ్ర గాయమైయింది. తోటి విద్యార్థులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అప్పటికే వెంకటేష్ మృతిచెందాడు. ఘటన స్థలాన్ని ఒంగోలు డిఎస్‌పి మురళీకృష్ణ, శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ పరిశీలించారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని తోటి విద్యార్థులు కళాశాల ఎదుట ఆందోళన చేపట్టారు. చేతికి అందివస్తాడు అనుకున్న కుమారుడు మృతిచెందడంతో తల్లి రమణమ్మ, తండ్రి శ్రీను బోరున విలపించారు. ఆందోళనకు దిగిన విద్యార్థులతో పోలీసులు, కళాశాల యాజమాన్యం మాట్లాడారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సార్వత్రిక సమరం





ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీలక్ష్మిజ్యోతి

ఇండియా వేదికతోనే అభివృద్ధి

కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి శ్రీలక్ష్మి జ్యోతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ఇండియా కూటమితోనే సాధ్యమని కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి నల్లగొర్ల శివ శ్రీలక్ష్మి జ్యోతి అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మజుందార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలో సోమవారం పర్యటించారు. గన్నవరం రోడ్డులో ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలన్ని గాలికి వదిలేశారని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాలకు ఉద్యోగాలు, పరిశ్రమలు, తాగునీటి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యి రాష్ట్రం అభివృద్ధివైపు నడుస్తుందని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టు కట్టలేదని విమర్శించారు. ప్రజలు వాస్తవాలు గమనించి ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి నల్లగొర్ల శివ శ్రీలక్ష్మి జ్యోతి, బాపట్ల ఎంపిగా జెడి శీలంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పేరం ప్రభాకర్, సిపిఎం నాయకులు బత్తుల హనుమంతరావు, షేక్ మౌలాలి, బొడెంపూడి సూరిబాబు పాల్గొన్నారు.



హెలీప్యాడ్ పనులు పరిశీలిస్తున్న దామచర్ల సత్య

హెలీప్యాడ్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - మర్రిపూడి

నేడు మర్రిపూడిలో జరగనున్న హిందూపురం ఎంఎల్ఎ, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పర్యటన కోసం సిద్ధం చేస్తున్న హెలీ ప్యాడ్ ప్రాంగణం, ఏర్పాట్లను టిడిపి రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య సోమవారం పరివేక్షించారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగే బహిరంగ సభలో బాలకృష్ణ తోపాటు ఎన్‌డిఎ కూటమి ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, కొండపి ఎంఎల్ఎ అభ్యర్థి డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, తెలుగు యువ నేత పాల్గొంటారని తెలిపారు.

ప్రచారంలో కృష్ణ చైతన్య

ప్రజాశక్తి - మార్కాపురం

వైసిపి పాలన మళ్లీ రావాలని, అప్పుడే సంక్షేమంతో పాటు అభివృద్ధి కొనసాగుతుందని వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య చెప్పారు. పట్టణంలోని 1వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగారు. ఎంఎల్ఎగా తన తండ్రి అన్నా రాంబాబు, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మారంరెడ్డి పుష్పలత, రామకృష్ణారెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో కృష్ణచైతన్య

బాపట్ల జిల్లాలో ప్రధాన పార్టీల అభ్యర్థులు వీరే...



గంట అంజిబాబు, బాపట్ల కాంగ్రెస్



ఆమంచి కృష్ణమోహన్ చీరాల, కాంగ్రెస్



ఎ కిషోర్‌బాబు అద్దంకి, కాంగ్రెస్



ఎన్ శివశ్రీలక్ష్మిజ్యోతి పర్చూరు, కాంగ్రెస్



బూరగ సుబ్బారావు వేమూరు, కాంగ్రెస్



మోపిదేవి శ్రీనివాసరావు రేపల్లె, కాంగ్రెస్



ఏలూరి సాంబశివరావు పర్చూరు, టిడిపి



గొట్టిపాటి రవికుమార్ అద్దంకి, టిడిపి



అనగాని సత్యప్రసాద్ రేపల్లె, టిడిపి



నక్కా ఆనందబాబు వేమూరు, టిడిపి



వేగేశన నరేంద్రవర్మ బాపట్ల, టిడిపి



ఎంఎం కొండయ్య చీరాల, టిడిపి



కోన రఘుపతి బాపట్ల, వైసిపి



కరణం వెంకటేష్ చీరాల, వైసిపి



యడం బాలాజీ పర్చూరు, వైసిపి



పానెం చినహనిమిరెడ్డి అద్దంకి, వైసిపి



వరికూటి అశోక్‌బాబు వేమూరు, వైసిపి



డాక్టర్ ఈపూరు గణేష్ రేపల్లె, వైసిపి

ఎంఎల్ఎ ఏలూరి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఓటు వేసిన ప్రజలను బానిసలుగా చూసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకుండానే నూరుశాతం అమలు చేసినట్లు అబద్దాలు చెబుతున్నాడని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. మండలంలోని హనుమోజిపాలెంలో జనసేన, టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి జనసేన ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ దుర్మార్గపు వైసీపీ పాలన అంతం చేయడం కోసమే కూటమి కట్టాయని అన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధి లేక రాష్ట్రం 10ఏళ్లు వెనకబడిందని అన్నారు. సాగునీరు, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉచితంగా దొరికే ఇసుకను ఇష్టం వచ్చినట్లు అమ్మేసుకుని రూ.వేల కోట్లు సంపాదించారని పేర్కొన్నారు. ఓటు వేసిన ప్రజలను బానిసలుగా చూసే జగన్ దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చాడని అన్నారు. ఈ విధానాన్ని నిర్మూలించడానికి టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పర్చూరు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు, ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏలూరి సాంబశివరావు



ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టిడిపిలో చేరిక

గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని సజ్జాపురం, ఏల్చూరు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పుట్టవారిపాలెంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టిడిపిలో సోమవారం చేరారు. వారికి రవికుమార్ టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించారు. సజ్జాపురం మాజీ సర్పంచ్ తేలప్రోలు వెంకటరావు తన అనుచరులతో సహ టిడిపిలో చేరారు. ఏల్చూరు వైసిపి నాయకులు దుగ్గిసాని అంకిరెడ్డి, బొగ్గుల అంజిరెడ్డి ఆధ్వర్యంలో 10కుటుంబాలు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి

ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - నగరం

టిడిపితోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని ఈదుపల్లి, మీసాల వారి పాలెం, దాసరివారి పాలెం, తాడివాకవారి పాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఆయనకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి ఆశీర్వదించారు. ప్రజల ఆశీస్సులతో ఎన్నికల ప్రచారం కొనసాగించారు. స్థానిక రామాలయంలో పూజలు చేశారు. అనంతరం మాట్లాడారు. టిడిపితోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్ళదని ఆరోపించారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌ఛార్జి మట్టి భాస్కర్, కొలసాని రాము, టిడిపి మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, ఆళ్ల పూర్ణచంద్ర, ఆళ్ల చౌదరి, మాజీ జెడ్‌పిటిసి మేకా వెంకట శివరామకృష్ణ, మన్నెం నాగమణి, మాజీ సర్పంచి లుక్కా గుడారి అంకయ్య పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

టిడిపితోనే ప్రజాసంక్షేమం

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి అధికారానికి వస్తేనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి జరుగుతాయని టిడిపి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. కర్లపాలెం మండలం బుద్ధాం, యాజలి, దమ్మనవారి పాలెం గ్రామాల్లో ఆయన సోమవారం ప్రచారం నిర్వహించారు. ఎంఎల్ఎగా తనను, ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.



ఎన్నికల ప్రచారంలో నరేంద్ర వర్మ



సార్వత్రిక సమరం



ప్రకాశం జిల్లా అసెంబ్లీ అభ్యర్థులు వీరే..


దామచర్ల జనార్దన్ (టిడిపి)
ఒంగోలు నియోజక వర్గం


బాలినేని శ్రీనివాసరెడ్డి (వైసిపి)
ఒంగోలు నియోజక వర్గం


టి. నాగలక్ష్మి (కాంగెస్)
ఒంగోలు నియోజక వర్గం


కె.నారాయణ రెడ్డి (టిడిపి)
మార్కాపురం నియోజక వర్గం


అన్నా రాంబాబు (వైసిపి)
మార్కాపురం నియోజక వర్గం


జావిద్ అన్వర్ (వైసిపి)
మార్కాపురం నియోజక వర్గం


ఉగ్ర నరసింహారెడ్డి (టిడిపి)
కనిగిరి నియోజక వర్గం


దద్దాల నారాయణ (వైసిపి)
కనిగిరి నియోజక వర్గం


సుబ్బారెడ్డి (కాంగెస్)
కనిగిరి నియోజక వర్గం


ముత్తుముల అశోక్‌రెడ్డి (టిడిపి)
గిద్దలూరు నియోజక వర్గం


కె.నాగార్జున రెడ్డి (వైసిపి)
గిద్దలూరు నియోజక వర్గం


పి. పెద్దరంగస్వామి (కాంగెస్)
గిద్దలూరు నియోజక వర్గం


గొట్టిపాటి లక్ష్మి (టిడిపి)
దర్శి నియోజక వర్గం


బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి (వైసిపి)
దర్శి నియోజక వర్గం


పి. కొండారెడ్డి (కాంగెస్)
దర్శి నియోజక వర్గం


డాక్టర్ స్వామి (టిడిపి)
కొండపి నియోజక వర్గం


ఆదిమూలపు సురేష్ (వైసిపి)
కొండపి నియోజక వర్గం


పి.సుధాకర్ (కాంగ్రెస్)
కొండపి నియోజక వర్గం


జి.ఎరిక్షన్‌బాబు (టిడిపి)
వైపాలెం నియోజక వర్గం


టి. చంద్రశేఖర్ (వైసిపి)
వైపాలెం నియోజక వర్గం


బి.అజితారావు (కాంగెస్)
వైపాలెం నియోజక వర్గం


వియజకుమార్ (టిడిపి)
ఎస్ఎన్‌పాడు నియోజక వర్గం


మేరుగ నాగార్జున (వైసిపి)
ఎన్ఎన్‌పాడు నియోజక వర్గం


పి.విజేష్‌రాజ్ (కాంగ్రెస్)
ఎస్ఎన్‌పాడు నియోజక వర్గం

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి : బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

వైసిపి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం ద్వారా మేలు జరిగినట్లు వైసిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని దేవతి వెంకటసుబ్బయ్యనగర్‌లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి ఆటో డ్రైవర్లతో మాట్లాడారు. వారితో నడిచి సమస్యలు తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లకు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆటో కార్మికులు తోపాటు అన్ని రంగాల కార్మికులందరూ వైసిపి ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు. తొలుత ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దర్శి మండలంలోని రామచంద్రపురం, ఎర్రఓబనపల్లి గ్రామాలలో మన ఊరికి మన శివన్న అనే కార్యక్రమం జిల్లా పరిషత్ చైర్స్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నందినితో కలిసి నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా


ఆటో డ్రైవర్లతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న శివప్రసాద్‌రెడ్డి

శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతుల కోసం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి, అన్ని విధాల రైతులను ఆదుకున్నట్లు తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయంగా ప్రతి ఏడాది రూ.13, 650 ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అన్ని విధాల మేలు జరుగుతుందన్నారు. గ్రామాలలో తాగునీరు, రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు వైసిపి ప్రభుత్వం చేసినట్లు తెలిపారు. తమ కుటుంబం గత 20 ఏళ్లుగా దర్శి నియోజకవర్గంలోని ప్రజలందరికీ అన్ని విధాల సేవలందిస్తున్నట్లు తెలిపారు. తన తండ్రి, తన హయాంలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివద్ధి చేశామన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వ హయంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి ఓటేస్తే పేదలందరూ నష్టపోతారని తెలిపారు. సచివాలయ వద్ద వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజల ఇంటివద్దకే అందుతున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన పలువురు వైసిపిలో చేరారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, సర్పంచులు కైపు నాగేశ్వరమ్మ, సుబ్బారెడ్డి, చిన్నిరెడ్డి, నాయకులు బాదం రమణారెడ్డి, నాగిరెడ్డి, నాగేశ్వరరావు, బక్కిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వైసిపిలో చేరిన వారితో మంత్రి నాగార్జున

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-మద్దిపాడు

చీమకుర్తి మండలం పులికొండ గ్రామానికి చెందిన రెండు కుటుంబాల వారు సోమవారం వైసిపిలో చేశారు. పోలినేని వెంకట్రావు ఆధ్వర్యంలో వైసిపి సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మేరుగ నాగార్జున సమక్షంలో సోమవారం పార్టీలో చేరారు. మంత్రి నాగార్జున వారికి కండువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

సీతారాంపురం గ్రామానికి చెందిన మల్లె బోయిన గంగరాజు యాదవ్ , ఎదుళ్ళ చెరువుగ్రామానికి చెందిన చితన బోయిన రమణయ్య యాదవ్ టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో సోమవారం టిడిపిలో చేశారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ స్కూల్స్ అధినేత కుందూరు తిరుపతిరెడ్డి, సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి, టిడిపి హనుమంతునిపాడు మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, బీరం వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జంకె వెంకట రెడ్డి

వైసిపితోనే సమన్యాయం : అన్నా

ప్రజాశక్తి-కొనకనమిట్ల

వైసిపితోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని వైసిపి మార్కాపురం నియోజక వర్గ అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తెలిపారు. మండల పరిధిలోని వింజనర్తిపాడు, దేవిరెడ్డిపల్లె, నాగంపల్లి, సలనూతల, చినమనగుండం, గొట్లగట్టు గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు గడప గడపకూ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సిఎం అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా అనా న్రాంబాబును, వైసిపి ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపిపి మారబోయిన మురళీకష్ణయాదవ్, జడ్‌పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, మాజీ సర్పంచి ఉడుముల గురువారెడ్డి, శివాలయం మాజీ చైర్మన్ కంకణాల రమేష్, వైసిపి మండల కన్వీనర్ శంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచి తాతిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, పెద్దవెంకట రెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పున్నం శ్రీను, సర్పంచి వెంకటమురళి, ఉపసర్పంచి గాడి కోనేటిరెడ్డి, నాయకులు ఉడుముల కాశిరెడ్డి, నాగం బాలగురవయ్య,బి.మాలకొండయ్య, మాజీ ఎంపిటిసిలు పెద్దవెంకటయ్య, గోనుగుంట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

టిడిపి కూటమి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి విజయ కుమార్

ప్రజాశక్తి - మద్దిపాడు

వైసిపి పాలనలో అభివద్ధి శూన్యమని టిడిపి కూటమి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్.విజయకుమార్ తెలిపారు. మండల పరిధిలోని వెంకటరాజు పాలెం, దొడవరప్పాడు ఎస్‌సి కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తొలుత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంతి బాబు, గ్రామ అధ్యక్షుడు పాటిబండ్ల అజయ్ బాబు, తెలుగు యువత అధ్యక్షులు చుండూరి రఘురాం, మాజీ సర్పంచి గోరంట్ల చిరంజీవి, గోవాడ సురేష్, దాసరి శ్రీను, బొమ్మల కోటేశ్వరరావు, తొమ్మిదో వార్డు మెంబరు బొమ్మల శ్రీనివాసరావు, బొమ్మల చంద్రశేఖర్, పంతగాని చంద్రశేఖర్, గోపతోటి ఇర్మియా, గోపతోటి ఏసయ్య, గోవాడ నాగ చంద్రబాబు, కొత్తిమీర నాగేశ్వరరావు, కొత్తిమీర ప్రకాశం, యడ్లపల్లి నాగేశ్వరరావు, కొత్తిమీర సుబ్బారావు, కొత్తిమీర మురళి, కొత్తిమీర రవిచంద్ర, కొత్తిమీర బాబూరావు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న విజయకుమార్

ఉప్పుగుండూరులో ఇంటింటి ప్రచారం..

నాగులుప్పలపాడు : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి బిఎన్.విజయకుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని ఉప్పుగుండూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి తోనే రాష్ట్రాభివద్ధి సాధ్యమని తెలిపారు. యువత భవిష్యత్ మెరుగుపడాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కనగాల శ్రీనివాసరావు, జంజనం వెంకట సుబ్బయ్య, పి.శ్రీకాంత్,సెల్వం , జాన్సన్,పెంట్యాల కోటి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, నందిని

పేదల సంక్షేమమే ధ్యేయం : బూచేపల్లి

ప్రజాశక్తి-కురిచేడు

పేదల సంక్షేమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సతీమణి నందిని తెలిపారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని గెలిపించాలని కురిచేడు పంచాయతీలో ఇంటింటి ప్రచారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ కురిచేడు మండల అభివృద్ధి బూచేపల్లి కుటుంబంతోనే సాధ్యమని తెలిపారు. తన భర్త బూచేపల్లి సుబ్బారెడ్డి ఎమ్మెల్యే ఉన్న సమయంలో దర్శి నియోజకవర్గం అభివృద్ధి చెందినట్లు తెలిపారు. తన కుమారుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి దర్శి ఎమ్మెల్యే ఉన్న సమయంలో దర్శి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డిని భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ యన్నాబత్తిన సుబ్బయ్య, జడ్‌పిటిసి ఏసుం వెంకటనాగిరెడ్డి, ఎంపిపి బెల్లం కోటేశ్వరమ్మ, సచివాలయ మండల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి వీరగంధం కోటయ్య, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, కురిచేడు సర్పంచి కేశనపల్లి క్రిష్ణయ్య, ఆవుల వెంకటరెడ్డి, బయ్యవరం సర్పంచి ఎం. నాగేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పొగాకు వేలాన్ని పరిశీలిస్తున్న యశ్వంత్ కుమార్

పొగాకు వేలం కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-కొండపి

ప్రస్తుతం మార్కెట్‌లో ఏరకం గ్రేడ్ పొగాకు అమ్ముడు పోతుందో రైతులు గ్రహించి అందుకు అనుగుణంగా పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకురావాలని పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్‌కుమార్ తెలిపారు. కొండపి వేలం కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మార్కెట్‌లో ఏరకం గ్రేడ్లకు ఎంత ధర పడుతుందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొగాకును బయట అమ్మటం నేరమన్నారు. అక్రమంగా పొగాకు అమ్ముకున్న వారు బోర్డు తీసుకొనే చర్యలకు గురికావాల్సి ఉటుందన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. కొండపి పొగాకు వేలం కేంద్రంలో శనివారం నాటితో 3 రౌండ్ పొగాకు కొనుగోళ్లు ముగిశాయని సోమవారం నుంచి 4వ రౌండ్ పొగాకు కొనుగోళ్లు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు మెంబరు బొడ్డపాటి బ్రహ్మయ్య , వేలం నిర్వహణాదికారి జి.సునీల్‌కుమార్ , రైతులు పాల్గొన్నారు. కొండపి పొగాకు వేలం కేంద్రానికి జువ్విగుంట, అయ్యవారిపాలెం, తంగెళ్ల, జాళ్లపాలెం, పీరాపురం గ్రామాలకు చెందిన రైతులు 1, 056 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 777 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 279 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.294, అత్యల్ప ధర రూ.215, సరాసరి ధర రూ.250.56 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాదికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

నేడు స్వర్ణాంధ్ర సాకార యాత్ర

కొండపి : కొండపి నియోజకవర్గ పరిధిలోని మర్రిపూడిలో మంగళవారం సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ నిర్వహిస్తున్న శంఖారావ యాత్రను జయప్రదం చేయాలని టిడిపి కొండపి మండల అధ్యక్షుడు బి.యలమందనాయుడు కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 13న నిర్వహిస్తున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో భాగంగా నందమూరి బాలకష్ణ స్వర్ణాంధ్ర సాధికార యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.


మాట్లాడుతునన ఈదా సుధాకర్‌రెడ్డి

దొనకొండను అభివృద్ధి చేస్తాం

కాంగ్రెస్‌పార్టీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి- దొనకొండ

కాంగ్రెస్ పార్టీ హమీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందని, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే దొనకొండను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్‌పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే పి. కొండారెడ్డితో దొనకొండలో సోమ వారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు సాధించడంలో విఫలమైందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చిందని ఎద్దేవా చేశారు. బిజెపికి తొత్తులుగా మారి విభజన చట్టంలో ఒక హామీని కూడా సాధించలేక పోయారని విమర్శిం చారు. దర్శి నియోజక వర్గానికి సాగర్ నీరు తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. ఒక్క అవకాశం ఇచ్చి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. దొనకొండలో విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. మెగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. దొనకొండ ప్రాంత అభివృద్ధికి బాధ్యతగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టీ దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండారెడ్డి మాట్లాడుతూ ఇతర పార్టీల అభ్యర్థుల లాగే ఎన్నికలకు మాత్రమే పరిమితం కాకుండా తాను స్థానికంగా ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని టీడీపీ, వైసీపీలు బిజెపికి తొత్తులుగా మారినట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి మేలు చేకూర్చక పోగా వారిపై పెనుభారాలు మోపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం దర్శి డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.కోటయ్య, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మశాన వాటిక ఆక్రమణదారులపై

చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి- కనిగిరి

హిందూ శ్మశాన వాటికను ఆక్రమించు కునేందుకు ప్రయత్నిస్తున్న ఆక్రమణ దారులపై చర్యలు తీసుకొని శ్మశాన వాటిక ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని కోరుతూ కనిగిరి పట్టణంలోని పాతూరు, మంగలి మాన్యం వాసులు ఆర్‌డిఒకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ మంగలిమాన్యంలోని సర్వే నెంబర్ 488 లో 70 సెంట్లు భూమిని 100 సంవత్సరాలకు పైగా నుంచి మంగలి, ముదిరాజ్, సూర్య బలిజ, కుమ్మరి, బలిజ, బోయ,యాదవ మొదలగు కులాల వారు శ్మశాన వాటికగా వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. అయితే ఎస్‌కె. బాబుద్దిన్ (విశ్రాంత సివిల్ సప్లై డిల్లీ)అనే వ్యక్తి శ్మశాన వాటికను తాను కొనుగోలు చేశానని చెప్పి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 2009లో అప్పటి తహశీల్దారు ఆ భూమిని సర్వేయర్ చేయించి అది ప్రభుత్వ భూమి అని ఆ స్థలంలో బోర్డు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలప ఐక్యవేదిక కన్వీనర్ పిసి. కేశవరావు, పాతూరు, మంగలి మాన్యంకు చెందిన నాయకులు ఈర్ల విజయరామరాజు, పెద్దిశెట్టి కొండయ్య, పాలూరి నారాయణ, ఆకుపాటి శ్రీనివాసులు, తిరుపతి, వెంకటేశ్వర్లు, నంబుల నరసయ్య, మాసిపల్లి రామయ్య, వీరబోయిన కాశయ్య, పాలూరి మాలకొండయ్య, వెలుతుర్ల కొండలు తదితరులు పాల్గొన్నారు.


ఆర్‌డిఒ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి : స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి ఐదేళ్ల పాలనలో కొండపి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు గురించి చెప్పాలని టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. టంగుటూరు మండల పరిధిలోని ఎం. నిడమానూరు, మర్లపాడు, కందు లూరు, మల్లవరప్పాడు, కారుమంచి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో కొండపి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామని విజయ్ కుమార్ , చదలవాడ చంద్రశేఖర్ , బెల్లం జయంతి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే స్వామి

టిడిపిలో చేరిక

శింగరాయకొండ మండలానికి చెందిన పలువురు టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య సమక్షంలో సోమవారం టిడిపిలో చేరారు. శింగరాయకొండ కుచెందిన బచ్చు యుగంధర్, బచ్చు పవన్, బాషా, ఊళ్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని బేసిన్ పల్లెపాలెంకు చెందిన గొల్లపాతు స్వాములు ఆధ్వర్యంలో 10 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చీమకుర్తి కష్ణ, కాక శ్రీనివాసరావు, మేకల నరేష్, మేకల అంకమరావు, బాయిరెడ్డి మురళి, కానాల బాలాజీ, నూతలపాటి చైతన్య, గొల్లపోతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి పాటుపడింది టిడిపినే..

తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న



మాట్లాడుతున్న తిరునగరి జ్యోత్స్న

ప్రజాశక్తి-కొండపి

దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళలకు రాజ్యాధికారం, ఆస్తి హక్కులో సమాన హక్కు కల్పించిన పార్టీ తెలుగుదేశం అని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న అన్నారు. కొండపి నియోజకవర్గ స్థాయి మహిళా విజయభేరి కార్యక్రమాన్ని సోమవారం కొండపిలోని సీతారామ కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా జ్యోత్స్న తిరునగరి, ఆచంట సునీత, నాగేంద్రమ్మ, దామచర్ల సత్య, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి నాడు అధికార కోసం మహిళలను మోసం చేసే విధంగా అలివిగాని హామీలు ఇచ్చి మాట తప్పడని ఆరోపించారు. నాడు సంపూర్ణ మద్యపాన నిషేధం చేశాకే ఓట్లు అడుగుతామని చెప్పిన వైసీపీ నాయకులు నేడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతుంటే పట్టించుకోని ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని చెప్పారు. చట్ట ఆమోదం లేని దిశా చట్టాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం మహిళలను మోసగించడం కాదా అని ప్రశ్నించారు. అంగన్వాడీ, డ్వాక్రా సాధికార రాష్ట్ర అధ్యక్షురాలు అచంట సునీత మాట్లాడుతూ ఆడబిడ్డలు ఆర్థికంగా స్థిరపడాలన్న దఢ సంకల్పంతోటి సమాజంలో నిలబడాలన్న వారికి ఆర్థిక చేయూతని అందించడమే లక్ష్యంగా నాడు చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టారని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారకరామారావు ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడంతోపాటు, రాజ్యాధికారంలో భాగస్వామ్యలను చేయటం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమైందని తెలిపారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో చేర్చారని తెలిపారు.

ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎక్కడో వలస పక్షులను తీసుకొచ్చారని ఆరోపించారు. ఎంపీగా వచ్చిన భాస్కర్‌రెడ్డి ఎర్రచందనం చెట్లను నరకడంలో ఫేమస్ అయితే, ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చిన ఆదిమూలపు సురేష్ ఎన్నికలకు ఒకసారి నియోజకవర్గం మార్చడం స్పెషల్ అని ఎద్దేవా చేశారు. గత 40 ఏళ్లుగా ప్రకాశం జిల్లా అభివద్ధిలో దామచర్ల, మాగుంట కుటుంబాల ప్రస్థానాన్ని ఎవరూ చెరపలేరని తెలిపారు. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం ప్రజా ఆస్తులను దోచుకోవడానికి జగన్మోహన్‌రెడ్డి పన్నిన కుట్ర అని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దుచేసి ప్రజలకు మేలు చేస్తుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ఇంతటి మండుటెండలో సైతం మహిళా భేరి విజయవంతం చేయడంలో సహకారం అందించిన మహిళలందరికీ చేతులు జోడించి నమస్కారాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆడబిడ్డలకు ఎప్పుడు ఒక తల్లిలాగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాగుంట రాఘవరెడ్డి సతీమణి చందనారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, మాజీ శాసనసభ్యులు అచ్యుత్ కుమార్, జిల్లా అంగన్వాడి, డ్వాక్రా సాధికార అధ్యక్షరాలు, నాగేంద్రమ్మ, రాష్ట్ర నాయకులు రావిపాటి సీతమ్మ , తొకల భారతి, మంగపాటి ప్రశాంతి, దేపూరి రత్తమ్మ, బొద్దులూరి ప్రసన్న లక్ష్మీ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి పనుమర్తి సుధాకర్‌రావు

ప్రజాశక్తి-కొండపి

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పనుమర్తి సుధాకర్‌రావు తెలిపారు. సోమవారం నాడు మండలంలోని పెరిదేపి గ్రామంలో ముప్పరాజు శేషయ్య విజ్ఞాన కేంద్రంలో మేనిఫెస్టో కర్రపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పసుమర్తి సుధాకర్‌రావు మాట్లాడుతూ ప్రత్యేక హెూదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మి, పెరిదేపి సిపియం నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలకు పింఛన్ల నగదు

కమిషనర్ జస్వంతరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలోని సామాజిక భద్రత పింఛన్ల లబ్ధిదారులకు వారి బ్యాంకు అకౌంట్లకు పింఛన్ నగదు జమ చేయనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆధార్ నెంబర్ లింకు అయిన బ్యాంకు అకౌంట్‌కు, ఎన్‌పిసిఐ అనుసంధానం చేయబడిన పెన్షన్‌దారుల అకౌంట్‌కు పింఛన్ సొమ్ము జమ చేస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ పింఛన్ మే ఒకటో తేదీన, మే నెల పింఛన్ జూన్ ఒకటిన జమ చేయడం జరుగుతోందన్నారు. అకౌంట్‌లకు పింఛన్ సొమ్ము జమచేయబడిన లబ్ధిదారుల జాబితా వార్డు సచివాలయాలలో ఉంటుందని తెలిపారు. డిబిటి ద్వారా నగదు బదిలీ కాని లబ్ధిదారులకు వారి ఇళ్లవద్దనే పింఛన్ అందిస్తామని చెప్పారు. వికలాంగులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారికి, అస్వస్థతతో ఉన్నవారికి, అనారోగ్యంతో మంచానికి పరిమితం అయిన వారికి, చక్రాల కుర్చీకి పరిమితం అయిన వారికి సైనిక సంక్షేమ పింఛన్‌లు తీసుకుంటున్న యుద్ధ వీరుల కుటుంబంలోని వృద్ధ వితంతువులకు వారి ఇళ్ల వద్దనే సచివాలయ సిబ్బందితో పింఛన్‌లు పంపిణీ చేస్తామని తెలిపారు. పింఛన్‌దారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పింఛన్‌లు పంపిణీ చేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలిపారు. పింఛన్‌లకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా సంబంధిత సచివాలయంలో కానీ లేదా నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం ఫోన్ నెంబర్: 18004252858కు తెలియజేయాలని కోరారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

సిపిఎం డివిజన్ కార్యదర్శి రంగారావు



మాట్లాడుతున్న తాండవ రంగారావు

ప్రజాశక్తి-దర్శి

నరేంద్ర మోడీ బిజెపికి వ్యతిరేకంగా వచ్చే ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. సోమవారం సాయంత్రం దర్శి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్లూరి కొండారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డితో కలిసి సిపిఎం నాయకులు రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడియార స్తంభం సెంటర్లో ఈదా సుధాకర్‌రెడ్డి, పుట్లూరు కొండారెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణ పుల్లారెడ్డి, అంజిరెడ్డి, సిపిఎం నాయకులు ఎల్లంపల్లి ఆంజనేయులు, బోడపాటి హనుమంతరావు పాల్గొన్నారు.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి-కొమరోలు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికి వెళ్లిన వృద్ధుడు మండ్ల బాలయ్య(70) వడదెబ్బతో సోమవారం మృతిచెందాడు. మండలంలోని నల్లగుంట్ల గ్రామ సమీపంలో ఉదయం ఉపాధి హామీ పనికి వెళ్లిన బాలయ్య పనిచేస్తూ ఎండ వేడిమికి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి కూలీలు గమనించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బాలయ్యను తరలించారు. వైద్యులు పర్యవేక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. బాలయ్య మృతితో నల్లగుంట్ల గ్రామంలో విషాదం నెలకొంది.

నవతరం పార్టీ అభ్యర్థికి

గాజు గ్లాసు గుర్తు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో జనసేన పార్టీకి కేటాయించిన గాజు గ్లాస్ గుర్తును ఎన్నికల అధికారులు ఆ పార్టీ పోటీ చేయని చోట్ల ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించారు. రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షునిగా ఉన్న జనసేన పార్టీకి అధికారికంగా గాజు గ్లాస్ గుర్తును కేటాయించకపోవడంతో వారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ గాజు గ్లాస్ గుర్తును జనసేన పార్టీ అభ్యర్థులకు కేటాయించినట్లు ప్రకటించారు. అయితే కేంద్ర ఎన్నికల సంఘం నుంచి తగిన ఉత్తర్వులు సోమవారం నాటికి స్థానిక ఎన్నికల అధికారులకు రాకపోవడంతో జనసేన పోటీ చేయని స్థానాల్లో, నమోదు కాబడిన వేరే రాజకీయ పార్టీలు చెందిన అభ్యర్థులకు, స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాస్ గుర్తును కేటాయించడం జరిగింది. బాపట్ల పార్లమెంటు నియోజకవర్గంలో నవతరం పార్టీ తరపున పోటీ చేసిన నలమాల తిరుపతిరావు అనే అభ్యర్థికి గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. బాపట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 15 మంది చొప్పున అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరికి వరుస క్రమంలో గుర్తులుగా టెలివిజన్, మంచం,గాజు గ్లాసు, కోటు, బావి, బాకా, ఎయిర్ కండిషన్, వజ్రం, గన్నా కిసాన్, బకెట్, బీరువా ఇలా గుర్తులను కేటాయించారు. ఈ విధంగా అన్ని నియోజకవర్గాలలోనూ ఎన్నికల అధికారులు గాజు గ్లాస్ గుర్తును కేటాయించినట్లు తెలుస్తోంది.

నగదు కట్టడిపై మరింత దృష్టి

స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓటర్లను ప్రలోభపెట్టేలా తరలించే డబ్బును కట్టడి చేయడంపై మరింత దష్టి పెట్టాలని ఎన్నికల స్పెషల్ జనరల్ అబ్జర్వరు రామ్మోహన్ మిశ్రా తెలిపారు. అదే సమయంలో తనిఖీల పేరుతో సామాన్య జనానికి ఇబ్బంది కలిగించరాదని స్పష్టం చేశారు. సోమవారం జిల్లాకు వచ్చిన ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగం చేపట్టిన పై చర్యలపై సమీక్షించారు. ఇప్పటికే జిల్లాకు జనరల్ అబ్జర్వర్లుగా వచ్చిన అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె మెహతా, ఖజాన్ సింగ్, పోలీసు అబ్జర్వరు హసీబ్ ఉర్ రెహమాన్ లతో కలిసి జిల్లాలోని పరిస్థితిపై ఆరా తీశారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ అంశాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా స్పందిస్తూ జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను అభినందించారు. ముఖ్యంగా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితుల దష్ట్యా కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్న తీరును ప్రశంసించారు. అభ్యర్థులు చేస్తున్న ఖర్చుపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. సువిధ యాప్ ద్వారా ఫిర్యాదులను సమర్థంగా సత్వరమే పరిష్కరిస్తున్న తీరుపైనా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన పటేల్, డిఆర్ఒ ఆర్.శ్రీలత, నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా ఓటర్లు 12,91,716 మంది..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా విడుదల చేశారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ముగియడంతో బరిలో ఉండే అభ్యర్థుల పేర్లను ఆయన అధికారికంగా ప్రకటించారు. అనంతరం అభ్యర్థులకు గుర్తింపు చిహ్నాలను కేటాయించారు. బాపట్ల జిల్లాలో 6,29,794 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,61,841 మంది మహిళ ఓటర్లు, 81 మంది ఇతర ఓటర్లు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు. జిల్లాలో మొత్తంగా 12,91,716 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు.బాపట్ల పార్లమెంట్, జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలతో కలుపుకొని మొత్తం 104 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. మే 13వ తేదీన ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 337 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక మైనవిగా గుర్తించామన్నారు. మొత్తంగా 68శాతం పోలింగ్ కేంద్రాలలో అంటే 1,030 పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ, వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను నియమిస్తామన్నారు. అలాగే సంతనూతలపాడు నియోజకవర్గంలోని 128 పోలింగ్ కేంద్రాలలోనూ పై విధానాన్ని అమలు చేస్తామన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో డిస్పాచ్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ లు ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సిబ్బంది నియామకం పూర్తి చేశామన్నారు. వారికి మొదటి దశ శిక్షణ పూర్తి కాగా, మరోసారి మే నెల ప్రారంభంలోనే శిక్షణ ఇస్తామన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన హెూమ్ ఓటింగ్ కొరకు దివ్యాంగులు, 85 సంవత్సరాలు దాటిన వారి నుంచి 955 దరఖాస్తులు అందాయన్నారు. విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు వినియోగించుకోవడానికి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు ఉన్న వారికి బాపట్ల జిల్లా కేంద్రంలోనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. అత్యవసర సేవలలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నంగాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పగటి ఉష్ణోగ్రత అధికంగా నమోదవుతున్నందున ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద షామియానా, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

ఎన్నికల బరిలో 104 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గానికి నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన అనంతరం వివిధ రాజకీయపార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు 15 మంది ఎన్నికల బరిలో నిలిచారు. బాపట్ల పార్లమెంట్‌కు నామినేషన్ల గడువు చివరి రోజుకు మొత్తంగా 20 మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో ముగ్గురు నామినేషన్లు రిజక్ట్ చేశారు. సోమవారం ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 15 మంది అభ్యర్థులు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో ఉన్నట్లయింది. వేమూరు, బాపట్ల, పర్చూరు, అద్దంకి, చీరాల అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 15 మంది చొప్పున రేపల్లె అసెంబ్లీ నుంచి 14 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. మొత్తంగా బాపట్ల పార్లమెంట్ 6 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎన్నికల బరిలో 104 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వేమూరు అసెంబ్లీ వైసిపి అభ్యర్థిగా వరికూటి అశోక్‌బాబు, టిడిపి అభ్యర్థిగా నక్కా ఆనందబాబు, కాంగ్రెస్ అభ్యర్థిగా బూరగ సుబ్బారావు పోటీ చేస్తున్నారు. బాపట్ల నుంచి వైసిపి అభ్యర్థిగా కోనా రఘుపతి, టిడిపి అభ్యర్థిగా వేగేశన నరేంద్రవర్మ, కాంగ్రెస్ అభ్యర్థిగా గంటా అంజిబాబు పోటీ చేస్తున్నారు. పర్చూరు నుంచి వైసిపి అభ్యర్థిగా యడం బాలాజీ, టిడిపి అభ్యర్థిగా ఏలూరి సాంబశివరావు, కాంగ్రెస్ అభ్యర్థిగా నల్లగొర్ల శివశ్రీ లక్ష్మిజ్యోతి పోటీ చేస్తున్నారు. అద్దంకి నుంచి వైసిపి అభ్యర్థిగా పాణెం హనిమిరెడ్డి, టిడిపి అభ్యర్థిగా గొట్టిపాటి రవికుమార్, కాంగ్రెస్ అభ్యర్థిగా అడుసుమల్లి కిశోర్‌బాబు పోటీ చేస్తున్నారు. రేపల్లె నుంచి వైపిపి అభ్యర్థిగా ఈపూరి గణేష్, టిడిపి అభ్యర్థిగా అనగాని సత్యప్రసాద్, కాంగ్రెస్ అభ్యర్థిగా మోపిదేవి శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారు. చీరాల అసెంబ్లీ నుంచి వైసిపి అభ్యర్థిగా కరణం వెంకటేష్, టిడిపి అభ్యర్థిగా మద్దులూరి మాలకొండయ్య, కాంగ్రెస్ అభ్యర్థిగా ఆమంచి కృష్ణమోహన్ పోటీ చేస్తున్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు సుబ్బారావు

నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కొల్లూరు (బాపట్ల జిల్లా)

మంచి కమ్యూనిస్టు ఎలా ఉండాలో ధూళిపాళ్ల సుబ్బారావును చూసి నేర్చుకోవాలని, ఈ తరం యువకులు ఆదర్శంగా తీసుకోవాల్సిన వ్యక్తి సుబ్బారావు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొల్లూరు మండల పరిధిలోని అనంతవరం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు ధూళిపాళ్ల సుబ్బారావు ఆదివారం మృతిచెందిన విషయం విదితమే.. ఈయన పార్థివ దేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పి.నరసింహారావు సోమవారం సందర్శించి.. ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో వి.శ్రీనివాసరావు మాటాడుతూ సుబ్బారావు పెద్దగా చదువుకోపోయినప్పటికీ కమ్యూనిస్టు సిద్ధాంతాలకు, నైతిక విలువలకు కట్టుబడి తుది శ్వాస విడిచే వారికి కట్టుబడి పనిచేశారని చెప్పారు. ఇప్పుడు వచ్చే రాజకీయ నాయకులు నైతిక విలువలను పక్కనపెట్టి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సిపిఎం అగ్ర నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యను అనంతవరం గ్రామానికి తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న స్థితిగతులపై సర్వే చేయించడంలో సుబ్బారావు పాత్ర ముఖ్యమైందన్నారు. ఈ సర్వే ఆధారంగా సుందరయ్య దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలపై పోరాటం నిర్వహించటానికి ఉపయోగపడిందని చెప్పారు. ధూళిపాళ్ల సుబ్బారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రైతుసంఘం నాయకులు పి.నరసింహారావు మాట్లాడుతూ కమ్యూనిజానికి విలువలు ఉంటాయని, ఏ రంగంలో ఉన్నా ఇలాగే ఉంటారని, డబ్బు సంపాదించే ఉద్దేశం వారికి ఉండదని, అలాంటి విలువలకు కట్టుబడి ఉన్న వ్యక్తి సుబ్బారావు పేర్కొన్నారు. లంక భూముల విషయంలోనూ, ఆర్‌సి భూములు విషయంలోనూ కూలి రేట్లు పెంచడంలోనూ ఆయన ముందుండి పని చేసేవాడని చెప్పారు. అలాంటి వ్యక్తి సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు కార్యక్రమానికి సిపిఎం కొల్లూరు మండల నాయకులు బి.సుబ్బారావు అధ్యక్షత వహించారు. తదనంతరం సుబ్బారావు పార్థివదేహాన్ని అంబులెన్స్‌లో ఎక్కించి.. డొనేట్ ఇచ్చిన విజయవాడ ఇబ్రహీంపట్నం దగ్గర ఉన్న నిమ్రా మెడికల్ కాలేజీకి పంపించారు. కార్యక్రమంలో సిపిఎం తెనాలి నాయకులు ములక శివసామిరెడ్డి, వేమూరు నియోజకవర్గ నాయకులు బి.అగస్టీన్, కొల్లూరు నాయకులు తోడేటి సురేష్, వేములపల్లి వెంకటరామయ్య, భట్టిప్రోలు నాయకులు సత్యనారాయణ నాగరాజు, శివన్నారాయణ, స్థానిక నాయకులు వెంకటరత్నం, నాగేశ్వరరావు, రాంబాబు, వెంకటరావు, కోటేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

1న చీరాలలో చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి-చీరాల



చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంఎం కొండయ్య

మే ఒకటో తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా చీరాలలో పర్యటన ఖరారయ్యింది. టిడిపి చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య, బాపట్ల పార్లమెంటు అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ స్థానిక టిడిపి కార్యాలయ సమీపంలో సభా ప్రాంగణం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంకు అభ్యర్థి ఎంఎం కొండయ్య హెలిప్యాడ్ వద్ద భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1న చంద్రబాబు పర్యటనను టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో బాచిన చెంచు గరటయ్య, సలగల రాజశేఖర్, సజ్జా వెంకటేశ్వర్లు, తేజ, అరవపల్లి కుమార్, గూడూరి శివరాం ప్రసాద్, పలువురు నేతలు పాల్గొన్నారు.

నేడు ముఖ్యనేతల ప్రచారం

- టంగుటూరుకు సిఎం జగన్ రాక
- ఒంగోలులో లోకేష్ యువజనులతో సభ
- మర్రిపూడిలో బాలకృష్ణ ఎన్నికల సభ

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఎన్నికల ప్రచారం ముమ్మరమవుతోంది. మళ్లీ రాష్ట్రనేతలు జిల్లాలో ప్రచారంపై కేంద్రీకరించారు. కీలకమైన నియోజకవర్గాల్లో ప్రచారసభలునిర్వహిస్తున్నారు. మంగళవారం నాడు సిఎం జగన్ కొండపి నియోజకవర్గం టంగుటూరులో జరిగే ఎన్నికల ప్రచారసభలో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు ఆయన అక్కడ జరిగే సభలో పాల్గొని ప్రసంగిస్తారు. కొండపిలో మంత్రిఆదిమూలపు సురేష్‌పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. ఇక్కడ ఆయన గెలుపు పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారింది. పైగా రెండుసార్లు అక్కడ తెలుగుదేశం నుంచి డోలావీరాంజనేయస్వామి గెలిచారు. ఆయన మూడోసారి గెలుపుకోసం కీలకంగా పావులు కదుపుతున్నారు. కొండపిలో తెలుగుదేశం గెలుపును దామచర్ల సత్య ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈనేపద్యంలో కొండపిలో ఎన్నికల సభకు సిఎం జగన్ రావడం చర్చగామారింది. అదే విధంగా ఇదే నియోజకవర్గంలోని మర్రిపూడి మండలంలో సినీనటుడు బాలకృష్ణ కూడా సాయంత్రం జరిగే సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఆయన హెలికాప్టర్‌లో రానున్నారు. అందుకోసం అక్కడ పార్టీనేతలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఒంగోలుకు పార్టీ జాతీయకార్యదర్శి నారా లోకేష్‌రానున్నారు. గుంటూరు రోడ్డులో ఆయన పాల్గొనే సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్ ఏర్పాట్లపై పార్టీనేతలతోనూ భేటీఅయ్యారు. లోకేష్‌సభకు యువతను హాజరుపరిచేందుకు పార్టీనేతలు సన్నాహాల్లో ఉన్నారు. ఇలా ఒకే రోజులో రెండు ప్రధానపార్టీలకు చెందిన ముగ్గురు కీలక నేతలు జిల్లాలో పర్యటించనున్నారు. ఎన్నికల సభల్లో పాల్గొని ప్రసంగించనున్నారు. తమ పార్టీల నుంచి పోటీలో ఉన్న అభ్యర్దులగెలుపుకోసం ఈసభలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల ప్రచారం వేడెక్కింది. నియోజకవర్గాల్లో ముమ్మరప్రచారంలో ఉన్నారు. చేరికలు కొనసాగుతున్నాయి. వ్యూహాత్మక సమ్మేళనాలు నడుస్తున్నాయి. వివిధ సామాజిక తరగతులకు అభ్యర్దులు పలు రకాలుగా హామీలు గుప్పిస్తున్నారు. ఓట్లు కోసం అన్ని కోణాల్లో వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు.


క్రమశిక్షణ కలిగిన అధికారి 'డాక్టర్ భగవాన్ నాయక్'

- కరోనా సమయంలో విశేష సేవలు
- జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా మన్ననలు
- నేడు ఉద్యోగ విరమణ సభ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డాక్టర్ ఎం.భగవాన్ నాయక్ పరిచయం అక్కర లేని పేరు. ఉన్నత విలువలు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన డాక్టర్ భగవాన్ నాయక్ ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్‌గా 2 ఏళ్ళుగా విశేష సేవలు అందించారు. కరోనా సమయంలో వైద్యులకు మెరుగైన వైద్యసేవలు సమర్థవంతంగా అందించి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. గత 33 సంవత్సరాలు వైద్య విద్య, వైద్య, ఆరోగ్య శాఖలలో వివిధ హెూదాలలో పదవులు నిర్వర్తించి నేడు పదవీ విరమణ చేస్తున్న జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్‌నాయక్ ఉద్యోగ ప్రస్థానంపై ఓ కథనం..

డాక్టర్ ఎం.భగవాన్ నాయక్ 1991లో విజయనగరం జిల్లా ఎల్.కోటలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా ఉద్యోగ ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. ఇక్కడ రెండు సంవత్సరాల పాటు రోగులకు విశేష సేవలు అందించారు. 1993లో విశాఖపట్టణం కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎందరో వైద్య విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారు. అనంతరం 2009లో ఉద్యోగోన్నతిపై గుంటూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులలో చేరారు. ఇక్కడ వైద్య విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారు. విశాఖపట్టణం కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో అసోసియేషన్ ప్రొఫెసర్‌గా విధులను సమర్ధవంతంగా నిర్వర్తించారు 2015 నుంచి 2022 వరకు గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేశారు.



డాక్టర్ భగవాన్‌నాయక్

కరోనా సమయంలో విశేష సేవలు

కరోనా సమయంలో డాక్టర్ ఎం.భగవాన్ నాయక్ గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. కరోనా మొదటి, రెండ దశ ఉధృతంగా ఉన్న సమయంలో వైద్యులు ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్యసేవలు అందించారు. కరోనా సమయంలో భగవాన్ నాయక్ వైద్యులను సమన్వయం చేసుకుంటూ గుంటూరు జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించారు.

రెండేళ్లు సూపరింటెండెంట్‌గా సేవలు

2022 నుంచి నేటి వరకు డాక్టర్ ఎం.భగవాన్‌నాయక్ ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్‌గా రెండేళ్ల పాటు వైద్య సేవలు అందించారు. ఒక వైపు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను, మరో వైపు వైద్య కళాశాలను సమన్వయం చేసుకుంటూ ముందు కెళ్లారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల పేరు చెబితేనే ప్రధాన సమస్యలు, విజ్ఞప్తులు, ఇతర సమస్యలు నిత్యం ఎదురవుతాయి. డాక్టర్ భగవాన్ నాయక్ తన అనుభవంతో రెండేళ్ళ పాటు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రధాన సమస్యలన్నింటిని పరిష్కరించగలిగారు. జిజిహెచ్‌లో కరోనా రోగుల కోసం ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయగలిగారు. తన పనితీరుతో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల మన్ననలు పొందారు. నేడు పదవీ విరమణ చేయనున్న డాక్టర్ ఎం.భగవాన్ నాయక్‌కు భార్య పద్మాభాయి, కుమారుడు నాగ అశుతోష్, కుమార్తె జాగృతి ఉన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా మంగళవారం పదవీ విరమణ చేయనున్న డాక్టర్ భగవాన్ నాయక్‌ను జిజిహెచ్ ఆడిటోరియంలో జిజిహెచ్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ సిబ్బంది ఘనంగా సన్మానించనున్నారు.

70 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని బండ్లమూడిలో సుమారు 70 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరాయి. సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్‌కుమార్ పార్టీ కండువాలు కప్పి.. వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, కాట్రగడ్డ రమణయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు వనిపెంట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.